


# నవభూమి

## జిల్లా అనుబంధం

10 ఆగస్టు,2025 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in




# ఆదివాసీలను ముందుంచుతాం

- ఎస్పీ రోహిత్ రాజు
- ఆదివాసీలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం





**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరఫున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చర్ల మండలంలోని చెన్నాపురం, పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను, దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను, పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో, చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సహాపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు ప్రతాప్, వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్ పాల్గొన్నారు

# 32 కేజీల గంజాయి పట్టివేత

**మణుగూరు ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం నుంచి వరంగల్ కు ఆటోలో తరలిస్తున్న 32 కేజీల గంజాయిని మణుగూరు ఎస్సై రంజిత్ సిబ్బందితో కలిసి శనివారం పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన శ్రీనివాసు, మహబూబాబాద్ కు చెందిన కుమార్ లు ఆటోలో గంజాయిని తరలిస్తున్నారు. మణుగూరు మండలం తోగూడెం గ్రామం వద్ద ఈ రోజు ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న ఆటోను పరిశీలించగా 15 ప్యాకెట్లు ఉన్న గంజాయిని పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.16 లక్షలు ఉంటుందని సిఐ నాగబాబు తెలిపారు



# పల్లె రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- రహదారుల నిర్మాణంతో గ్రామాలను అనుసంధానిస్తున్నాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- 2.50 కిలోమీటర్ల నన్యాతండా - బేతంపూడి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రేత్యేక ద్రుష్టి సారించి అనతికాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతిరాజ్ రోడ్ల శాఖ రూ.1.80కోట్ల నిధులతో మండలంలోని బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50కిలోమీటర్ల బిటి రోడ్డు పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటైన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణావ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందని, రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. పంచాయతి రాజ్ శాఖా నుంచి నియోజకవర్గంలో 8.50కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహాదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్ల, త్రాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటివరకు 80శాతం మేర పనులు పూర్తికాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉన్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సిఉంటుందని హెచ్చరించారు. శంఖుస్థాపనికు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేనిని శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, టి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, కొమారి కృష్ణ, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో ఆదివాసీలకు పోలీసు శాఖ ఘన సన్మానం

## అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా రాఖీ వేడుకలు



ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 9: సోదర సోదరీ మణుల ఆప్యాయతకు అద్దం పట్టే రక్షాబంధన్ (రాఖి) వేడుకలను మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం అన్నా చెల్లెళ్ళు అక్కతమ్ముళ్లు ఘనంగా జరుపు కున్నారు.సోదరీ సోద రుల అనుబంధానికి రక్షాబంధ నం ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి ఆడపడుచు తన సోదరునికి రాఖీ కట్టి తనకు ఎల్లప్పుడు రక్షణగా ఉండాలని, తమ అన్నదమ్ములు ఎప్పుడు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారు. రాఖీ కట్టించుకున్న సోదరులు తమ ఇంటి ఆడబిడ్డల జీవితాలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో ఉండా లని దీవించారు.ఆడపడుచులు అంతా తమ సోదరులకు రాఖీ కట్టేందుకు సుదూర ప్రాంతాల నుండి వచ్చి రాఖీలు కట్టి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు.అక్క-తమ్ముడు,అన్న-చెల్లెలు యొక్క అనుబంధానికి,ప్రేమకు గుర్తుగా రాఖీలు కట్టి సోదరులకు మిఠాయిలు తినిపించారు.నేను నీకు రక్ష,నీవు నాకు రక్ష అంటూ అన్న తమ్ముళ్ళకు అక్క చెల్లెలు(రక్షాబంధన్) రాఖీలుకట్టి అన్న దమ్ముల ఆశీర్వాదం తీసుకున్నారు.శని వారం సెలవు దినం కావడంతో ప్రతి ఒక్క కుటుంబంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్



కామేపల్లి, నవభూమి,ఆగస్టు 9 : కామేపల్లి మండలం టేకుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సపావట్ శంకర్ -పద్మ ల కూతురు శ్రీ దివ్య - తులసి గోపాలకృష్ణుడు ( ఆంధ్ర ప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం, కలగర గ్రామ వాస్తవ్యులు బాణావత్ లచ్య - రాజమ్మ ల కుమారుడు) ల వివాహం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి, కలకాలంమంచి దాంపత్యంతో, సుఖంగా జీవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అంతకుముందు ఉదయం రాఖీ పౌర్ణమి వేడుకలలో భాగంగా సోదరి తో రాఖీ కట్టించుకుని, ఆశీర్వాదం తీసుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ రాఖీ పౌర్ణమి రోజున, అక్క తమ్ముళ్ళు, అన్నా చెల్లెలు ఎక్కడ ఉన్నా తమ సోదరులకు రాఖీలు కట్టడం వలన తమ బంధం మరింత బలపడే అవకాశం ఉందని, జీవితంలో కొన్ని సందర్భాల్లో జరిగే పొరపాట్లను కూడా సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని, నిజమైన బంధానికి రాఖీ గుర్తుగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లెలు సైదమ్మ, కుటుంబ సభ్యులు మహేష్ బాబు, ధనలక్ష్మి కవిత, బానోతు నరసింహ నాయక్, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ ట్రావెల్స్ కొత్త హెడ్డాఫీస్ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 09( నవభూమి ప్రతినిధి ): ప్రముఖ పర్యాటక సంస్థ సదరన్ ట్రావెల్స్ కొత్త హెడాఫీస్‌ను నగరంలోని లక్డికాపుల్‌లో ఘనంగా ప్రారంభించింది.ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్ బొగ్గరాపు, పంచాయతీరాజ్ కమిషనర్ సృజన గుమ్మల్ల పాల్గొన్నారు.సదరన్ ట్రావెల్స్ ఛైర్మన్, డైరెక్టర్ వీ. కృష్ణ ప్రాసాద్ మాట్లాడుతూ, ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కొత్త కార్యాలయం పర్యాటక సేవలను మరింత విస్తృతం చేస్తుందని తెలిపారు. 1970లో స్థాపించబడిన ఈ సంస్థ ఇప్పటివరకు 50 లక్షలకుపైగా కస్టమర్లకు సేవలు అందించిందని, 99 శాతం కస్టమర్ సంతృప్తి సాధించిందని చెప్పారు. అలాగే 2000కి పైగా గ్రూప్ టూర్లను విజయవంతంగా నిర్వహించామని వివరించారు. విజయవాడలో 225 గదుల హోటల్,ఆయన తెలిపారు.

# ఆదివాసీ గిరిజన సంస్కృతిని పరిరక్షించుకుందాం

### ■ కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు





జూలురుపాడు,ఆగస్టు 09 (నవభూమి ప్రతినిధి)- ఆదివాసీ గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షణ కు ప్రతి ఒక్క ఆదివాసీ కంకణ బద్ధలు కావాలని సామాజిక సామరస్య సంఘం తెలంగాణ కన్వీనర్ అప్పాల ప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఆదివాసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ సభ నిర్వహించి ఆదివాసి ఆడబిడ్డలతో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం సహా అనేక దేశాలలో అభివృద్ధి పేరిట ఆదివాసుల పై నిర్బంధ మారణకాండ అమలుచేస్తూ ఆదివాసులను రెండవ తరగతి ప్రజలు గా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇలాంటి దుశ్చర్యలపై ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఆదివాసులు చేసిన పోరాటాల ఫలితంగా ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించిందని అన్నారు. అడవిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణే తమ జీవన విధానంగా మలుచుకుని జల్, జంగిల్, జమీన్ నినాదాన్ని సార్థకం చేస్తూ అడవిని రక్షించేది ఆదివాసి గిరిజనులేనని అన్నారు. కార్యక్రమ అనంతరం వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసి పూజారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు తెల్లం నరసింహ రావు,యదలపల్లి వీరభద్రం,కొడెం సీతా కుమారి,పూనెం సూరయ్య,యదలపల్లి వీరాస్వామి,సోడె రోశయ్య,కొర్సా రమేష్, సంఘం నాగరాజు,బచ్చల అశోక్ సామాజిక సామరస్యత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్, జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవకు మారు పేరు చేతన ఫౌండేషన్

### ■ చేతన సేవలను కొనియాడిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్






ఖమ్మం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి: తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ఖమ్మం పట్టణంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాలలో ఘనంగా సేవా కార్యక్రమాలు చేస్తుంది చేతన ఫౌండేషన్. అమెరికాలో ఉంటున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వెనిగళ్ళ రవి కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న చేతన ఫౌండేషన్ సేవకు మారు పేరుగా నిలుస్తుంది. అందులో భాగంగా అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళు, స్వయం ఉపాధి కోసం 50 మందికి కుట్టు మిషన్లు, చిరు వ్యాపారస్తులు 50 మందికి నాలుగు చక్రాల తోపుడు బండ్లు, 60 మందికి కృత్రిమ పాదాళ్ళు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన పాల్గొని లబ్ది దారులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చేతన సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. మానవుని జీవితంలో సేవకు మించిన సంతృప్తి మరెక్కడా దొరకదని అన్నారు. చేతన ఫౌండేషన్ సభ్యులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, దొడ్డ సీతారామయ్య, తాతా గణేష్, చంద్రకాంత్ నవీన్, ఎస్.కె రషీద్ తదితరులు పాల్గొన్నారు.






# సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



ఎర్రుపలెం, నవభూమి ,ఆగస్టు 9: జమలా పురం గ్రామంలోని శ్రీవెంకటేశ్వరఅన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆల యానికి వచ్చిన భక్తులకు శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వ హిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన భక్తులు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోస్థలదాత,గౌరవ అధ్యక్షు రాలు కొడాలి విజయలక్ష్మి దేవి,సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీర మాచినేని వెంకటకృష్ణ,మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,కాకుమాను లీలా కృష్ణ,చొప్పవరపు శ్రీనివాసరావు,సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఎం శ్రేణులు



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 9 :** కేంద్రం లోని బిజెపిప్రభుత్వంపై దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగాంగా ఎర్రుపాలెం రింగ్ సెంటర్వద్ద సిపిఎంపార్టీమండలకార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన ప్లే కార్డ్ లతో నిరసన ప్రదర్శనచేసి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ బిహార్ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా స్వామ్యాన్ని అణచివేసే కుట్రలో బీజేపీ నేరుగా పాలుపంచు కుంటున్నట్లు తేలింది అన్నారు. మైనారిటీలను, ఎస్సీలను, ప్రతి పక్ష పార్టీల అనుకూల ఓటర్లను లక్ష్యంగా చేసుకునిఓట్లుతొలగించడంప్రజాస్వమ్యం పై దాడన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాల్లో 40శాతం నుండి 60 శాతం వరకు ఓట్ల తొలగింపు జరిగిందన్న వాస్తవంఆందోళనకలిగిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ బలహీనపరుస్తూ, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని,ఎన్నికల సంఘాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని తీవ్రంగా ధ్వజ మెత్తరు. బీహార్ ఎన్నికల్లో బిజెపి గెలవడం కోసం బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓటర్ల ను తొలగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టి సుమారు 65 లక్షల మంది ఓటర్లను తొల గించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. దీనిని ప్రజాస్వామిక వాదులువ్యతిరేకించా లని,ఓటర్ లిస్టులో పేర్లు లేకుండా చేసి ఎన్నికల్లో గెలిచే ఎత్తుగడలు వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్య క్రమంలో మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి సంజీవరావు,దుదిగం బసవయ్య,కూడలి నాగేశ్వరరావు గౌర్రాజు రాములు,దివ్వెల వీరాంజనేయులు,నక్క పుల్లారావు,షేక్ నాగులు మీరా,నంద్రు ప్రభుదాస్,బుడే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు



**పాల్వంచ ఆగస్టు 9 నవభూమి ప్రతినిది:** క్రిష్ణ మహేష్ యువసేన ఆధ్వర్యంలో శని వారం సినీనటుడు, సామాజిక సేవకుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు ప్రయాణికుల మధ్య కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ మహేష్ బాబు కేవలం సినిమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా అగ్రభాగాన నిలిచారన్నారు. 4500 మందికిపైగా చిన్నారులకు గుండె చికిత్సలు చేపించి, ఆయా కుటుంబాలకు దేవుడిగా నిలిచారని కొనియాడారు. ఇవేకాక ఇంకా మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ప్రయాణికులకు చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ మహేష్ యువసేన జిల్లా అధ్యక్షులు కనగాల రాంబాబు, సీనియర్ అభిమాని రాపాక కాంతరాజు, పట్టణ అధ్యక్షులు పాషా, పట్టణ ఉపాధ్యక్షులు మసూద్, పెద్దిరాజు, కాంపాటి ప్రసాద్, ఫణి, రమేష్, సురేష్, రవీందర్, మహేష్, సంజు తదితరులు పాల్గొన్నారు





## స్వామివారు ముత్యాలకవచ అలంకార రూపంతో దర్శనం





**ఎర్రుపాలెం, నవభూమి ,ఆగస్టు9:** తెలంగా ణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి, అమ్మ వార్లు శనివారంముత్యాలకవచ అలంకార రూపంతోభక్తులకుదర్శనమిచ్చారు. ప్రధన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ,అర్చకులు రాజీవ్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా పంచా మృతాలతోసర్వాంగభిషేకం నిర్వహించారు. శ్రావణమాసం, స్వామివారి పుట్టినరోజు సందర్భంగా ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అమ్మ వార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులుఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యం లో కంకణాలధారణ నిర్వహించారు. మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులుస్వామివారిని అమ్మవారి ఆలయాలతో పాటుగా వినా యకుని,ఆంజనేయస్వామి,శివాలయం, అయ్యప్పస్వామి ఆలయాలను దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, సూపరింటెండెంట్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,ముఖ్య అర్చకులు ఎం వెంకటరమణ, మురళీమోహన్ శర్మ,రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో ఆదివాసీలకు పోలీసు శాఖ ఘన సన్మానం

- ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**ఇల్లెందు ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు









ఇల్లందులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ చంద్రబాను, ఇల్లందు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని, ఆదివాసీ ముఖ్యులకు సన్మానించడం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పీ చంద్రబాను తదితరులు, సింగరేణి జీఎం, కోరం సురేందర్ తో పాటు నియోజక వర్గ ఆదివాసీ ముఖ్యులందరు బస్టాండ్ వద్ద ఉన్న కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ప్రపంచ ఆదివాసీ లందరికి శు భాకంక్షాలు తెలపడం జరిగింది.

## గ్రామ గ్రామాన రాఖీ పండుగ

## ఆనంద ఉత్సవాల మధ్య ఆడపడుచులు

- ఆత్మీయత అనురాగాల మధ్యన అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధాల పండుగ
- తరాలు మారిన తరగని ఆడపడుచుల అభిమానం
- అదే మన తెలుగు ఇంటి రాఖీ పండుగ గొప్పతనం

**తిరుమలా యపాలెం నవభూమి ఆగస్టు 9 –** తిరుమలాయపాలెం మండలం వ్యాప్తంగా శనివారం రాఖీ పండుగ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ప్రతి కుటుంబంలోని బాధపడుతున్న ఆనందోత్సవాల నడుము తమ అన్న తమ్ములకు చేతికి రక్షాబంధనం కట్టి ఆడపడుచుల అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగింటి ఆడపడుచుల సంప్రదాయబద్ధమైన తరాలు మారిన తరగని చిరునాముగా ఈ రాఖీ పండుగను రెండు తెలుగు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించుకుంటారు. తెలంగాణలో ప్రత్యేకంగా రాఖీ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది తెలంగాణ పౌరుషాల పోటీగడ్డకు రాఖీ పండుగ రక్షాబంధనం కట్టిన ఆడపడుచులకు నిలువెత్తు అద్దంలో నిలుస్తుంది. చరిత్ర పుటలలో రాఖీ పండుగకు చాలా గొప్పతనం ఉంది ఆస్తుల కోసమో ఐశ్వర్యల కోసమో కాకుండా అనుబంధాల మధ్య అన్న చెల్లెలు ఆత్మీయత అనురాగాల మధ్య కుటుంబాలు సంతోషంగా గడపాలని ఇంటి ఆడబిడ్డలు ఇలివేలుపు దేవతలుగా అన్నల యొక్క అభిమానానికి రక్షణ కవచంగా ఉంటారని ప్రత్యేకత ఈ రాఖీ పండుగను గ్రామాలలో పెద్ద ఎత్తున జరుపుకుంటారు ప్రతి కుటుంబంలోనూ ఈ పండుగ ఆనవైతిని ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి నాడు ఆనవాయితీగా జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలి ముతకని తారతమ్యం లేకుండా తెలుగింటి సంప్రదాయ బద్ధంగా ఈ రాఖీ పండుగను అక్కలు చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ పువ్వులు కట్టి రక్షబంధన్ యొక్క గొప్పతనాన్ని ఆడపడుచుల యొక్క విమానాన్ని కుటుంబాలలో నిలువెత్తు చూపిస్తూ ఉంటారు

# నూతన సీఐని సన్మానించిన సిపిఐ శ్రేణులు



**ఇల్లెందు ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పోలీస్ స్టేషన్ లో నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ కుమార్ గౌడ్ ను ఇల్లందు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఐ , ఏఐటీయూసీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని, లా అండ్ ఆర్డర్ కు సహకరించి తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి ఎండి. నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బొల్లి కొమురయ్య, బసిపాక రవి, ఆకుల చందర్ రావు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె వలి పాల్గొన్నారు

# 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన 1995-1996 బ్యాచ్ మిత్రులు



**తల్లాడ, నవభూమి, ఆగష్టు 9:** మోటర్ న్యూరాన్ వ్యాధితో బాధపడుతూ, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తోటి మిత్రుడుకు వారితోపాటు కుర్నవల్లి హైస్కూల్లో పదో తరగతి వరకు చదువుకున్న శ్రీలంకృష్ణారెడ్డికి 1995-96 బ్యాచ్ మిత్రులు 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ వ్యాధి నుండి తమ మిత్రుడు తొందరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలూరు ప్రతాపరెడ్డి, ఎస్ కే సైదులు, ఎస్కే హసిన్, టీవీకే నాగాచారి, వడ్డే వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 9 నవభూమి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి మండల అధ్యక్షుడు మడివి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి జై ఆదివాసి జై జై ఆదివాసి, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత, కుంజ వెంకటేశ్ దొర, చింత నరసింహారావు, సున్నం జయరాజు, సున్నం చిరంజీవి, కారం రాజేష్, సున్నం రమేష్, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# దొరికిన ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు






**మణుగూరు ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ లో ఉన్న రాగి తీగని దొంగిలిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్టు ఈ సమావేశంలో తెలిపారు. కెల్లా దుర్గా ప్రసాద్, మంత్రి దుర్గా ప్రసాద్, చింతపల్లి శివ, గనగళ్ల గణేష్ జగదీశ్, కోరగటు నాగరాజు లు దొరికారు. పై అయిదుగురు ఒక ఆర్గనైజడ్ గ్రూప్‌గా మారి గ్రామీణ ప్రాంతాలలో పొలాల పక్కన ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్స్‌ల నుండి రాగి ని దొంగలించాలనే ఉద్దేశ్యం తో మంత్రి దుర్గాప్రసాద్, చింతపల్లి శివ లు ఇనుప, రాగి వస్తువులకు ఉల్లిగడ్డలకు అమ్ముతూ కొత్తగూడెం, ములుగు జిల్లాలో తిరుగుతూ ఎక్కడెక్కడ ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయి అనేది పగటి పూట చూసుకొని, కెల్లా దుర్గా ప్రసాద్, గనగళ్ళ గణేష్, కోరగట్టు నాగరాజు లతో కలిసి రాత్రి వేళల్లో పొలాలు దగ్గర ఉండే ట్రాన్స్ఫార్మర్ల ను రేంచీలు సహాయం తో విడదీసి అందులోని రాగి ని దొంగలించుకుపోవడం చేస్తూ దొంగలించిన రాగిని పాల్వంచ లోని ఒక దగ్గర దాచి ఎక్కవ పోగు అయ్యాక హైదరాబాద్ తీసుకెళ్లి అమ్ముకొని వచ్చిన డబ్బులను పంచుకొందామని అనుకున్నారు. ఈ క్రమంలో లోని దమ్మపేట, బూర్గంపాడు, అశ్వపురం, మణుగూరు, పస్రా, మంగపేట, పినపాక మండలంలో (సింగిరెడ్డి పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మర్స్ కలుపుకొని) మొత్తం గా 258 కేజీ ల రాగి ని దొంగిలించి పాల్వంచలోని చింతపల్లి శివ ఇంట్లో దాచిపెట్టి నిన్నటి రోజు సాయంత్రం మరలా కెల్లా దుర్గాప్రసాద్ కి సంబందించిన కియా క్యారెన్స్ కారు, స్కూటీ లపై ఈ అయిదుగురు కరకగూడెం లో కూడా ట్రాన్స్ఫార్లను దొంగలించడానికి వెళు ండగా ఉప్పాక స్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న పోలీస్ ఎస్పై సిబ్బందిని చూసి వాహనాలను వెనక్కి తిప్పుతూండగా పోలీస్ వారు పట్టు కొని అడిగితే దొంగతనలా విషయం బయటపడింది. ముద్దాయిలలో కెల్లా దుర్గా ప్రసాద్, కోరగట్టు నాగరాజులపై ఇది వరకు కాపర్ దొంగతనం కేసులు ఉన్నాయి. వీళు దమ్మపేటలో 5, బూర్గంపాడులో 2, అశ్వాపురంలో 1, మణుగూరులో 1, పస్రా లో1, మంగపేటలో 1 మరియు ఏడనాల్ల బయ్యారం లో 2 మొత్తం (13) కేసులలో దొంగతనాలు చేసినారు. ముద్దాయిల నుండి 13 కేసులకు సంబందించిన 258 కేజీ ల రాగి, ఒక కియా క్యారెన్స్ కార్, నెంబర్ లేని పాత ఎరుపు స్కూటీ, 5 సెల్ ఫోన్స్ సీజ్ చేయడం జరిగింది. మణుగూరు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం

- జండా ఆవిష్కరణ చేసిన ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది రమేష్ నాయక్







**చుంచుపల్లి ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి తండాలో శనివారం ప్రపంచ గిరిజన ఆదివాసీ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జండా ఆవిష్కరణ చేసిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది బాణోత్ రమేష్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు. జెండా ఎగురవేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల చరిత్రను చెరిపేయొద్దని, ప్రకృతిని ఆరాధించే ఆదివాసీలు భాష, మతం, సంస్కృతిని ఏర్పరచుకొని ప్రత్యేకత కలిగి ఉన్నారని, సమాజానికి దూరంగా జీవిస్తున్న గిరిజన తెగల ఉనికి లేకుండా చేసే కుట్రలో భాగంగా ఏజెన్సీలో ఖనిజ సంపదను దోచుకొని కేంద్ర ప్రభుత్వ చర్యలపై తీవ్రంగా మండిపడ్డారు. గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లో చేర్చాలని, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీ చేయాలని, గిరిజనుల సంస్కృతీ, సాంప్రదాయాలను పరిరక్షించి, ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ వేడుకలను నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజన చట్టాలను పటిష్ఠంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపురెడ్డి వీరబాబు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కున్సోత్ కిషన్ నాయక్, కోశాధికారి భాస్కర్ పవార్, పవన్, సురేష్, బాబు నాయక్, హునా బాయి, బుజ్జి బాయి, బిక్షపతి, గోపి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాలకు రాఖీ కట్టి అనుబంధాన్ని తెలిపిన ముస్లిం యువతి





**పాల్వంచ ఆగష్టు 9 నవభూమి ప్రతినిది:** రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కు పాత పాల్వంచకు చెందిన ముస్లిం యువతి సయ్యద్ జాకీరా రాఖీ కట్టి అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని చాటింది. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో మహిళలు ఆయనకు రాఖీలు కట్టారు. పాల్వంచ మండల పరిధి లోని పాత సూరారం గ్రామానికి చెందిన ఆదివాసి యువతులు కొత్వాల కు రాఖీలు కట్టారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తన మీద అభిమానంతో రాఖీలు కట్టిన మహిళలకు జన్మ జన్మలకు రుణపడి వుంటానని, వారి కుటుంబాల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు.

## రేపల్లెవాడలో దేవా కుటుంబాన్ని సంజీవ్ నాయక్ పరామర్శ

**ఇల్లెందు రూరల్ ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన, ఉమ్మడి చల్లసముద్రం గ్రామ పంచాయతీలో అందరికీ సుపరిచితుడైన బర్మావత్ దేవా ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సేవా లాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. దేవా కు సంతాపాన్ని, దేవా భార్య, కూతురు, అల్లుడి ని కలిసి తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారికి ఆర్థిక సహాయాన్ని భూక్య సంజీవ్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ నాయక్ తో పాటు బిఆర్ఎస్ అనుబంధం టి బి జి కె ఎస్ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్, ఇల్లందు టౌన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, వసంత్, ఇల్లెందు టౌన్ యూత్ ప్రెసిడెంట్ లలిత్, సంజీవ్ నాయక్ మిత్రులు డాక్టర్ యాకూబ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీలో చేరికలు



**గుండాల ఆగస్టు 9 నవభూమి:** సిపిఐ ( ఎంఎల్ ) మాస్ లైన్ ( ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసి ఆకర్షితులై గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం, మటన్ లంక గ్రామాల నుండి ఊకె బాబు, కుంజా కృష్ణ లు శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాపంథా పార్టీ మారిన పరిస్థితికి అనుగుణంగా తన పంథాను మార్చుకొని భారతదేశాన్ని పెట్టుబడిదారీ దేశంగా గుర్తించి, వర్గ పోరాటాలను ఉధృతం చేస్తున్న క్రమంలో దేశంలోనే అనేకమంది విప్లవకారులు తమ వైపు ఆలోచిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఊకె బాబు, కుంజా కృష్ణ చేరికలు మండలంలోని పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు కొనియాడారు. వీరే కాకుండా మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాపంథా ఎంచుకున్న మార్గం సరైందని భవిష్యత్తులో ఈ పార్టీలో చేరడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తున్న వారున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేస్తూ, విప్లవకారులపై తప్పుడు కేసులు పెట్టి జైలులకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఇందిరా గాంధీ లాంటి వారు ఎమర్జెన్సీని పెట్టి విప్లవకారులను అణిచివేయడానికి పగటి కలలు కని విఫలమయ్యారని, బిజెపి ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని భవిష్యత్తులో ఎదుర్కొంటుందని వారు ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు తెల్లం రాజు, కోడూరి జగన్, ఈసం చంద్రయ్య, బోర్ర వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్, పూకె శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ, అరేం రమేష్, మోకాళ్ళ పోతయ్య, ఊకే వెంకన్న, ఈసం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**ఖమ్మం, నవభూమి ఆగస్టు 9:** అన్నా చెల్లి, అక్క తమ్ముల అనుబంధానికి ప్రతికగా నిలుస్తున్న రక్షాబంధన్ వేడుకలను ఖమ్మం నగరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సోదరీమణులు ఉదయాన్నే తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఉత్సవం చూపుతూ ఉరుకులు పెట్టారు. తమ సోదరులకు రాఖీలు ఎప్పుడు కడదాం అన్న ఆలోచనతో ఒక చేతిలో రాఖి లు ఇంకొక చేతిలో మిఠాయి బాక్సులు పట్టుకొని హడావుడి చేస్తూ సోదరులనకు రాఖీలు కట్టేందుకు పయనమయ్యారు. అదేవిధంగా వారి అక్క చెల్లెలు ఎప్పుడు తమ ఇళ్లకు వస్తారు రాఖీలు కడతారు అన్న ఆతృతతో అన్నదమ్ములు ఎదురు చూడటం విశేషం. ఖమ్మం లో ఏర్పాటుచేసిన రాఖీ దుకాణాలు పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులతో సందడి వాతావరణం ఏర్పడింది.

సోదర భావంతో మంత్రికి రక్షాబంధన్..

మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో



మెరిసింది. వివిధ హోదాల్లో ఉన్న మహిళలు, గృహిణులు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు అందించారు.

మీరు మా సోదరుడు మాత్రమే కాదు మా కుటుంబానికి అండ అని పలువురు మహిళలు హృదయపూర్వకంగా పేర్కొన్నారు. మంత్రి కూడా స్నేహపూర్వకంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుభకార్యక్రమాలకు హాజరైన మంత్రి, అక్కడ కూడా మహిళల నుంచి రాఖీలు కట్టించుకున్నారు.

## యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదానం



**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** యువత ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని. యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె బాలు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం, రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ జర్నలిస్టులు, నమస్తే తెలంగాణ భానోత్ వీరు, ఆదాబ్ శ్రీనివాస్ లు రక్తదానం చేశారు. రక్తదానం చేయడంలో జర్నలిస్టులు ముందుకు రావడం శుభ సూచికమని సమాజంలో అనేక మార్పులకు జర్నలిస్టులు నాంది పలుకుతున్న తరుణంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు జర్నలిస్టులు ముందుండాలని కోరారు. ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ మరొకరి ప్రాణం కాపాడడం కోసం రక్తదానం చేసే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో అనేక సంఘటనలను ప్రతినిత్యం అందరం చూస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు. గర్భిణీ స్త్రీలు, వ్యాధిగ్రస్తులు, అనేక రుగ్మతులకు గురై అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అటువంటి వారిపై సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ మెలగాల్సిన అవసరం ఉందన్నారు. యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న ఎవరికి అయినా ఏ సమయంలోనైనా రక్తం కావాల్సి వస్తే మేమున్నామంటూ భరోసానిస్తాము. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు లగడపాటి రమేష, జర్నలిస్టులు తారక రామారావు, బానోతు రాందాస్ నాయక్, ఉపాధ్యాయులు బాలు, భరత్, ఫౌండేషన్ సభ్యులు జుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే, పవిత్రమైన ఆచారం రాఖీ పూర్ణమి: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబందాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బ్రహ్మ కుమారి మటం, భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆద్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం, శేషగిరిభవన్లో శనివారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేనికి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు బ్రహ్మకుమారి మటం సభ్యులు, మహిళాసమాఖ్య కార్యకర్తలు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, వీది నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. రాఖీ పండుగ మన సమాజంలో ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారమని, సోదర, సోదరీమణుల బంధాన్ని మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, మానవతా భావన, సామాజిక ఐక్యతను బలపరుస్తుందన్నారు. ఈ సాంప్రదాయాన్ని కాపాడుకోవడం, యువతకు అందించడం మనందరి బాధ్యత. సోదరులు సోదరీమణుల రక్షణకే కాక, సమాజం మొత్తానికి రక్షకులుగా నివాలన్నారు. తనకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి మటం సభ్యులకు, మహిళా సమాఖ్య నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కేటీఆర్‌కు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి మంత్రివర్యులు కేటీఆర్‌కు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం ఆమె బంజారాహిల్స్ లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని రోజాదేవి ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం రాఖీ పండుగను సోదర సోదరీల అనుబంధానికి ప్రతీకగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని, ఈ బంధం కేవలం వ్యక్తిగతం మాత్రమే కాకుండా ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని కూడా ప్రతి బింబిస్తుందని ఆమె పేర్కొన్నారు. కేటీఆర్ సోదరి స్నేహానికి ప్రతిగా రోజా దేవికి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు హాజరయ్యారు

# గుండాలలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**గుండాల ఆగస్టు 9 నవభూమి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం గుండాల మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనేం రమణ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గుండాల గ్రామపంచాయతీ నుండి భారీ ర్యాలీగా ప్రదర్శన చేసి జవ్వాజి లక్ష్మీనారాయణ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, ఏఐటిఎఫ్ జాతీయ అధ్యక్షులు ముక్తి సత్యం,
(సిపిఐ) ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ గుండాల మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య, గుండాల సిఐ ఎల్. రవీందర్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనెం శ్రీనివాస్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతతోనే హక్కులు, చట్టాలు సంక్షేమ పథకాలు, అమలు సాధ్యమని ఏజెన్సీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, ప్రపంచంలో ఆదివాసీలపై ఏదో ఒక మూలన ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండించాలంటే ఆదివాసీలంతా ఐక్యంగా పోరాటం చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వసంత్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పూనేం లక్ష్మయ్య, జబ్బ సుదర్శన్, గొగ్గేల సుధాకర్, పెండకట్ల మహేందర్ తదితరులు, స్థానిక నాయకులు, ఆదివాసీ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు గుండాల మండల ఆశా వర్కర్లు ఆదివాసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# పోరాట యోధుడు కొమరంభీం

- భీం పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు ఆదివాసీలు ఉద్యమించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** ఆదివాసీల హక్కుల పోరాట నీదుడు కొమరం భీం అని, ఆదివాసీల సంక్షేమ, వారి అభ్యున్నతికోసం తన తుదిశ్వాసవరకు పోరాడిన యోధుడు భీం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ, తెలంగాణ గిరిజన సమాఖ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఆదివాసీల జీవన విధానాన్ని గుర్తించి వారి అభ్యున్నతికోసం పాలకులు కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్య సమితి ఆగష్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. కొమరంభీం, మల్లుదొర, సమ్మక్క సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజంగం కల్పించిన చట్టాల, ఆదివాసీ హక్కుల అమలుకోసం ప్రాణత్యాగాలు చేశారని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికి ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. జల్ జంగల్ జమీన్లపై ఆదివాసీలకే సంపూర్ణ హక్కులు ఉన్నాయని, ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ కేంద్రంగా ఆదివాసీ ప్రజలను కూడగట్టి నిజం నిరంకుశ



ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ధీరుడు కొమరం భీం అని అయన సేవలను కొనియాడారు.

ప్రపంచ వ్యాపితంగా ఆదివాసీలు ఇంకా అన్ని రంగాల్లో వెనుకబడి వున్నారని దీనికి పాలకుల నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ఆదివాసీలు కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. భీం పోరాట స్ఫూర్తిని కొనసాగించి గిరిజన చట్టాల అమలు, పరిరక్షణకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు పల్నాటి ప్రశాంత్, నర్సయ్య, బోయిన విజయ్ కుమార్, షాహీన్, విజయలక్ష్మి, బాణోత్ శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, బాణోత్ చందర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు

**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** లక్ష్మిదేవిపల్లి మండలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల ఆదివాసీల ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వారి పోరాట స్ఫూర్తి, పోరాట పటిమను కొనియాడారు. కాకతీయులపై శ్రీ సమ్మక్క సారలమ్మల వీరోచిత తిరుగుబాటు, ఆంగ్లేయులపై బిర్సా ముండా ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనాజిల్లలో అధికారికంగా ఆదివాసీ దినోత్సవం జరిపినందుకు ప్రజాపాలన ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోడియం బాలరాజు, కాంగ్రెస్



నాయకులు పూణెం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తాటి పద్మ, నాగమణి, అనిత, శోభారాణి, కుమారి, రాములమ్మ, ఏ ఈ డబ్ల్యూ సి ఏ నాయకులు తెల్లం వెంకటేశ్వర్లు, రాంబాబు, పెండకట్ల కృష్ణయ్య, పోలెబోయిన వెంకటేశ్వర్లు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పూణె%శీ% నర్సయ్య, చుంచు జగన్, తాటి తిరుమల్, తాటి అశోక్, కుంజ హైమవతి, ఆర్టీసీ ఆదివాసీ ఉద్యోగులు సూరిబాబు, సారయ్య, చింత రాములు, శ్రీనివాస్, కొమరం భీం యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఆళ్ళపల్లిలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం







**ఆళ్లపల్లి ఆగస్టు 9 నవభూమి:** ఆళ్లపల్లి మండలంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి పురస్కరించుకుని పాయం రమేష్ అధ్యక్షతన శనివారం ఆళ్ళపల్లి లో భారీ బహిరంగ సభ ర్యాలీ జరిగింది. ఈ సభలో ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు చట్టాలు అమలు కోసం ఐక్యంగా పోరాటం చేసి అడవి నీ అటవీ చట్టాలను కాపాడుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ డల్యూ సీ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు, తెల్లం వెంకటేశ్వర్లు, కోర్స జేజే రాంబాబు, జిల్లా ఏ ఈ డల్యూ సీ ఏ కార్యదర్శి జోగా రాంబాబు, మాజీ ప్రజా ప్రతినిధులు పడిగ సమ్మయ్య, పెండకట్ల పాపారావు, కొమరం హనుమంతరావు, గోగ్గల లక్ష్మి, మంజు భార్గవి, గలిగ సమ్మక్క, పాయం నరసింహారావు, పూనెం లక్ష్మయ్య, ఈసం సాంబశివరావు, పెండేకట్ల సత్యం, కొమరం నరసింహారావు గోగ్గల గాదెరాజు, వెంకటకృష్ణ, వినోద్, రమేష్, ఊకే ఈశ్వరి, రామనాథం, వివిధ గ్రామాల పెద్ద మనుషులు మహిళలు యువకులు వివిధ శాఖల ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 9:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు తెలిపిన ఎన్టీపీసీ బృందం సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు 80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎంకు వివరించిన ఎన్టీపీసీ సీఎండీ. ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6700 మెగావాట్ల సామర్థ్యానికి అవకాశం ఉందని తెలిపిన ఎన్టీపీసీ బృందం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



# ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

- ప్రపంచ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కొరకు పోరాడండి
- ఆదివాసీల హక్కుల అమలుకై దీర్ఘకాలికంగా ఉద్యమించండి
- మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం

**ములకలపల్లి ఆగస్టు 9 నవభూమి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం అన్నారు. ఆగస్టు 9 న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నేడు ప్రజాస్వామ్యవాదులు, ఆదివాసులు అందరూ హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలసిన అవసరం ఎంతైనా ఉంది అని, ఒకప్పుడు స్వతంత్రంగా స్వచ్ఛంగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసి ప్రజలు నేడు ఆ హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తిప్పి కొట్టాలని ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసులందరూ తెలుసుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులను అడవి నుండి దూరం చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని, ఆదివాసులకు అడవిలో నుండి దూరం చేసి వారి హక్కులను కాలరాసే ప్రభుత్వం దుర్మార్గాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు స్వతంత్రంగా, స్వేచ్ఛగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసీ ప్రజలు బ్రిటీష్ సామ్రాజ్యవాదులు భారత దేశాన్ని ఆక్రమించి అడవులను వశపరచుకోవడానికి ప్రయత్నించినప్పుడు గిరిజనులు 75 సార్లు తిరుగుబాట్లు చేసి హక్కులు కాపాడుకున్నారని 1947 ఆగస్టు 15న అనేక త్యాగాలతో సాధించుకొన్న స్వాతంత్ర్యానంతరం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి, రక్షణకు భారత ప్రభుత్వం అనేక పథకాలు,ప్రణాళికలు రూపొందించామని, గిరిజనుల కోసం వారి రక్షణ కోసం రాజ్యాంగంలో 5,6 షెడ్యూల్డ్ పొందుపరిచామని,కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుతున్నాయని కానీ ఆదివాసీ, గిరిజనుల బ్రతుకు నేటికి అన్ని రంగాల్లో ముఖ్యంగా విద్య,వైద్యం, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో, సామాజికంగా, సాంస్కృతికంగా వెనుకబడి అత్యంత దయనీయంగా వుండటం, హక్కులు హరించివేయబడుతుండటం బాధాకరమైన విషయంఅని అన్నారు. ఇట్టి పరిస్థితుల్లోనే స్వాతంత్ర్యానంతరం కూడా ఆదివాసీ, గిరిజనుల ఉద్యమాలు జరుగుతున్నాయి. అభివృద్ధి పేరిట ఆదివాసీ గిరిజనుల జీవనాధారమైన అడవులను,పోడు భూములను, ఖనిజ సంపదను పెట్టుబడిదారీ వర్గాల లాభాల కోసం కొళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ ప్రయత్నాలను ఎదిరించి ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే పరిస్థితి ప్రపంచ వ్యాపితంగా వున్న పరిస్థితుల్లోనే ఐక్యరాజ్య సమితి 1994 నుండి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం.ప్రకటించి అన్ని దేశాలు ఆదివాసీల ప్రయోజనాలకు కృషి చేయాలని ప్రకటించిందని కానీ, అంగీకరించిన భారత ప్రభుత్వం కూడా పాటించటం లేదని అన్నారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల ప్రభుత్వం చేపట్టిన అరకొర పథకాలను గొప్పగా ప్రచారం కోసం జరుగుతున్నాయి. కానీ ప్రయోజనం లేదని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం మరింత వేగంగా ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని,ప్రస్తుత రాజ్యాంగాన్నే మార్చాలని, ఫాసిస్టు రాజ్యస్థాపన కోసం,ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలు అవలంభిస్తున్నదని గిరిజనాభివృద్ధికి నిధులు తగ్గిస్తు అణిచివేత విధానాలు అవలంభిస్తున్నారని అన్నారు.

మావోయిస్టుల అణిచివేత పేరిట ఆదివాసీ గిరిజనులైన తన దేశ ప్రజలపైనే యుద్ధం చేస్తున్నదని మణిపూర్లో మత దురహంకారంతో తెగల మధ్య ఆరని అగ్నిగుండం చేస్తున్నదని కులగణన పేరిట ఆదివాసీ గిరిజనులందరిని హిందువులేనని ప్రకటించే ప్రయత్నం చేస్తున్నదని. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టినా గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలనే అనుసరిస్తున్నదని అన్నారు. సాగులో వున్న పోడు భూములన్నింటికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజనుల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన పిసా చట్టం, 1/70 రెగ్యులేషన్, గిరికిలానీ కమీషన్ సూచనలు ప్రక్కన పెట్టారని ఏజెన్సీ అభివృద్ధి పేరిట చట్ట విరుద్ధంగా ఇసుక, నీరు, అటవీ వనరులు కొల్లగొట్టబడుతున్నారని అన్నారు.

సదస్సు అనంతరం పార్టీ ఆఫీసు నుండి మండల ప్రధాన బస్టాండ్ సెంటర్ వరకు అరుణోదయ కళాకారులు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరు కిషోర్, మండల నాయకురాలు నూపా సరోజిని, నాయకులు ఎర్ర గొర్ల రామారావు, వెలకం చలమన్న, బండారు నాగేంద్రబాబు, నాయకులు కురుసం ముఖేష్, పాయం రాజులు తదితరులు పాల్గొన్నారు.










# సింగరేణి కార్మిక వాడల్లో రాఖీ పౌర్ణమి సంబరాలు

**కొత్తగూడెం ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కార్మిక ప్రాంతాలైన కొత్త గూడెం ఏరియా కార్పొరేట్ ఏరియా లలో శనివారం రాఖీ పౌర్ణమి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు కార్మిక కాలనీలు కార్పొరేట్ ఏరియాలోని హెడ్ ఆఫీస్, చమాన్ బస్తి, బర్మా క్యాంపు, బాబు క్యాంపు, నర్సింగ్ కోటర్స్, మెయిన్ హాస్పిటల్ ఏరియా, రైటర్ బస్తి లతోపాటు రామవరం, రుద్రంపూర్, గౌతమ్ పూర్, శ్రీ ఇంక్లైన్ ఏరియాలలో కార్మికులు వారి కుటుంబ సభ్యులు వారి తోబుట్టువులైన అక్క చెల్లెలు అన్నదమ్ములతో రాఖీ పౌర్ణమి వేడుకలను చేసుకున్నారు. తోబుట్టువుల ప్రేమ అనురాగా లకు నిలయంగా చేసుకున్న రక్షక బంధం వేడుకల సందర్భంగా కార్మిక కాలనీలలో పండుగ వాతావరణం తో సందడి సందడిగా ఉంది.



## ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం







**పాల్వంచ టౌన్ ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచ లో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కొమరం భీమ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. భద్రు మాట్లాడుతూ ఆదివాసీల ముద్దుబిడ్డ కొమరం భీమ్ జల్, జంగల్, జమీన్ అంటూ నినదిస్తూ ఆదివాసీల హక్కుల కోసం పోరాడారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక వేషం, భాష, సంప్రదాయాలు గల తెగలు ఆదివాసీల తెగలు. ఈ తెగలు సమాజానికి దూరంగా కొండ కోనల్లో, అడవుల్లో నివసిస్తూ ప్రత్యేక వేషం, భాష, సంప్రదాయాలను కలిగి ఉండి వారి యొక్క ఉనికిని చాటుకున్నారు. సమాజం యొక్క నిరాదరణకు గురయ్యారు. వీరిని అందరితో సమానంగా సమాజంలో భాగంగా గుర్తించాలని కొమరం భీమ్ ఆదివాసీలను ఐక్యం చేసి ఎన్నో అన్యాయాలను ఎదిరించి ఆదివాసీల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. కొమరం భీమ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజంలోని అన్యాయాలను ప్రతిఘటించాలని, అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ఆదివాసి తెగలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని దీనికి విద్య ప్రధాన ఆయుధం అని అందరూ విద్యావంతులు కావాలని అన్నారు. మన తెలంగాణ ప్రభుత్వంగిరిజన విద్యార్థుల అభివృద్ధి కొరకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారు. విద్యార్థులు అందరూ మన ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తమకు కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుంటూ కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## జగదీష్ గౌడ్‌కు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన శిరీష సత్తూర్



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 9 :** రాఖీ పౌర్ణమి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిజగదీష్ గౌడ్‌కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ, ప్రజలకు మంచి మనసున్న అన్నగా ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తున్న జగదీష్ గౌడ్ సహకారం ఎనలేనిదని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి, కార్యకర్తల సంక్షేమానికి ఆయన కృషి అభినందనీయమని అన్నారు. రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమాభిమానాలను బలపరచే పవిత్ర పర్వదినమని, ఈ సందర్భాన్ని ఆనందంగా జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదివాసీ ముద్దు బిడ్డ కొమరం భీమ్ ఆశయాల సాధనకై

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- సూరారంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న కొత్వాల







**పాల్వంచ ఆగష్టు 9 నవభూమి ప్రతినిది:** ఆదివాసుల ముద్దు బిడ్డ కొమరం బీమ్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం పాల్వంచ మండలం పరిధి లోని పాత సూరారం గ్రామంలో జరిగిన కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కు కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తో పాటు కొత్వాల పాల్గొన్నారు. కొమరం బీమ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. ఆదివాసీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కొత్వాల మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూమి కోసం, భు క్తి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి కొమరం భీమ్ అని కొనియాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధికై కృషి చేస్తున్నదని అన్నారు.

**కొత్వాలకు రాఖీ కట్టి, సన్మానించిన మహిళలు**

ఈ సందర్భంగా సూరారం ఆదివాసీ మహిళలు కొత్వాల కు రాఖీ కట్టి శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మోషయ్య, పొడియం వీరాస్వామి, మెస్సు రాములు, కొర్సు వీరభద్రం, పొడియం సత్యం, తోలెం బాబూరావు, తోలెం కృష్ణ, సోడె మహేష్, మెస్సు ప్రవీణ్, సోడె వెంకన్న, పొడియం అప్పారావు, కొర్స వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణ, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్ రావు, దారా చిరంజీవి, గడ్డం రాంబాబు, గంగుల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఆరేం ప్రశాంత్, సోయం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పవిత్ర బంధం! భార్యాభర్తల అనుబంధం!!






**శెనగ మల్లేష్ / బూర్గంపాడు ఆగష్టు 9 నవభూమి ప్రతినిధి:** ఏ బంధమైనా దృఢంగా ఉండాలంటే వారిలో ప్రేమ ఉండాలి. ప్రేమ ఉంటే విధేయత ఉంటుంది. భార్యాభర్తల బంధంలో ఏ గొడవ వచ్చినా అది పరిష్కారం అవడం అనేది భార్యాభర్తలు ఎలా ప్రవర్తించారన్న దానిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా దంపతుల మధ్య అలకలు, విభేదాలు, కోపతాపాలు సహజంగా వస్తూ ఉంటాయి. ఇందులో ఎవరో ఒకరు తగ్గిన గొడవలు ఇట్టే సమస్య పోతాయి. భార్యాభర్తల బంధంలో మోసం అనేది నాశనం అంచుకు తీసుకువెళ్తుంది. అందుకే ఈ బంధంలో మోసాన్ని అసలు తావివ్వకూడదు. ప్రేమించే భర్త భార్య కు దొరికితే ఆ భార్యకు అంతకన్నా అదృష్టం మరొకటి ఉండదు. ఒకప్పుడు భార్యాభర్తల బంధం నేటి తరంలో భార్యాభర్తల బంధం చాలా వ్యత్యాసం కనబడుతుంది. నా లైఫ్ నా ఇష్టం అంటూ వారి ప్రవర్తన స్టైల్లో మార్పు రావడం వల్ల సంతోషంగా ఉన్న వారి మధ్య విభేదాలకు తావుకు దారి తీస్తుంది. ప్రతి భార్య తన భర్తకు విధేయత చూపించాలి, ప్రతి భర్త తన భార్యను ప్రేమించాలి. భార్యా భర్తల మధ్య రహస్యం ఉంటే ఆ బంధం చిరకాలం నిలిచి ఉండదు. తెలివైన భార్య తన భర్తను రాజుగా చేసి ఆ రాజుకు భార్యగా ఉంటే ఎంతో గౌరవంగా ఉంటుంది. చాలామంది భార్యలు తమ భర్తలను బానిసలుగా చేసి బానిసలకు భార్యలుగా ఉంటారు. అది ఎంతో అవివేకం. భార్య భర్తల మధ్య మూడో వ్యక్తి ప్రవేశం ఉంటే ఆ కుటుంబం పతనానికి గురవుతుంది. భర్త అయిన, భార్య అయిన ఇద్దరు సమానమే కదా, ఒకప్పుడు ఉన్న గౌరవం ప్రేమ సహనం నమ్మకం ఈ తరం వారిలో కరవై పోతుంది. ఎందువలన అనగా జీవితం సుఖానికి అలవాటు పడటం, అందాన్ని చూసుకొని మురవటం, డబ్బు, స్థాయి వలన బంధం క్షీణించిపోతుంది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఎప్పుడు కనీవిని ఎరగని వింతలు విడ్డూరాలు కనబడుతున్నాయి. కావున వివాహం అనేది ఎవరికైనా ఒక్కసారి జరుగుతుంది. ఇట్టి వివాహాన్ని పవిత్రంగా భావించి కష్ట సుఖాలలో తోడుగా నిలిస్తే ఆ బంధం దృఢంగా నిలుస్తుంది. నేటి తరంలో భార్యాభర్తలు బంధానికి అర్థం లేకుండా పోతుంది. పెళ్లయిన ఆరు నెలలకే విడాకులు. అక్రమ సంబంధాలు వారు ఆస్తిని చూసి ఉద్యోగాన్ని చూసి అందాన్ని చూసి ఎవరు తగ్గకపోవడం వారి జీవితంలో అర్థం చేసుకోకపోవడం ఇటువంటివి విడిపోవడానికి దారితీస్తుంది. భార్యాభర్తల బంధం అంటే మాట్లాడితే సంతోషం కలగాలి, కోప్పడితే భయం కలగాలి, కష్టములో తోడు నీడై నడవాలి. తప్పు చేస్తుంటే కసిరి సరిచేయాలి. నేటి దినాల్లో భార్యాభర్తలు అంటే ఇలా ఉండాలని అనిపించుకునేవారు కరువైపోయారు. భార్యాభర్తలు ఇద్దరూ ఒకే మాట ఒకే ఆలోచన కలిగి ఉండేలా ఉండాలి. అప్పుడే ఆ కుటుంబం నూరేళ్లపాటు సుఖశాంతులతో ఉంటుంది. భర్తకి భార్య బలం కావాలి, బలహీనత కాకూడదు. భార్యకి భర్త భరోసా కావాలి, భారం కాకూడదు. భార్య భర్తలు అనుబంధం అన్యోన్యం కావాలి అయోమయం కాకూడదు. భార్య భారాన్ని పెంచేది కాదు బాధ్యతను పంచుకునేదిలా ఉండాలి. భర్త భరించేవాడే కాదు భారం అనుకొని వాడిలా ఉండాలి. భర్త కోసం బ్రతికేది భార్య. భార్య చేసే త్యాగాలు ఎవరు చేయలేరు. భార్య పంచే ప్రేమ ఎవరూ పంచలేరు. భార్య పడే కష్టం ఎవరూ పడలేరు. భర్త ప్రేమను, అనురాగం తప్ప ఏదీ ఆశించకుండా బ్రతికేది భార్య. కుటుంబాల్లో ఎన్ని గొడవలు ఉన్నా సమాజంలో భర్త పరువును కాపాడాల్సిన బాధ్యత భార్యది. భార్యను చులకనగా చూడకుండా గౌరవించాల్సిన బాధ్యత బర్తదే. చివరిగా భార్యాభర్తలకు ఒక సలహా. జీవితాంతం ఒకరికి ఒకరు తోడుగా ఉండేదే భార్యాభర్తల అనుబంధం. కట్టుకున్న భర్తకు భార్య, భార్యకు భర్తని తోడుగా ఉంటారు. మధ్యలో వచ్చిన వారు ఎప్పుడో చివరిదాకా తోడుగా ఉండరు. మధ్యలో పుట్టే ప్రేమ శాశ్వతంగా ఉండదు. ఎందువలన అంటే మధ్యలో వచ్చే ప్రేమ అందాన్ని చూసి, ఉద్యోగాన్ని చూసి, ఆస్తిని చూసి ఆ ప్రేమ పుడుతుంది కాబట్టి ఆ ప్రేమ శాశ్వతంగా నిలవదు. అక్రమ సంబంధాలు వలన భార్యాభర్తల బంధం దూరం చేసుకునే వారీగా ఉండకూడదు. డబ్బు అందం ఉన్నంతవరకే మధ్యలో వచ్చే ప్రేమ నిలిచిపోతుంది. ఈ డబ్బు, అందం అన్ని సమసిపోతే ఆ ప్రేమ నిలవదు. కష్టం బాధ రోగం ఏమి వచ్చిన నీతో జీవితాంతం ఉండేది నీ భార్య, నీ భర్తనే. కావున భార్యను భర్త, భర్తను భార్య మోసం చేయక వారి ఇరువురు జీవితాంతం సుఖంగా ఉండాలంటే అన్నివేళల్లో తోడుగా నిలిస్తే ఆ బంధం దృఢంగా ఉంటుంది.

# అధికారులకు రక్షాబంధన్ కట్టి పండగ విశిష్టతను తెలిపిన రెవెన్యూ మహిళా ఉద్యోగి జోష్న









**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 8 -** తిరుమలాయపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగి జ్యోత్స్న అధికారులకు తన తోటి సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ పండుగ విశిష్టతను తెలిపినారు అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనే బంధానికి నిదర్శనం ఈ రాఖీ పండుగని ప్రతి శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున ఆడపడుచులు ఘనంగా జరుపుకునే ఈ రాఖీ పండుగ చాలా విశిష్టత ఉన్నది ప్రతి ఒక్కరు కూడా కుటుంబంలోనే ఆడపడుచులను సాంప్రదాయ బద్ధంగా గౌరవిస్తూ ఆడపిల్లలు అత్తవారిళ్ల నుండి తమ అన్న తమ్ముళ్ల వద్దకు వచ్చి ఆప్యాయతతో అనురాగాల మధ్యన రక్షాబంధనం కట్టి అన్నయ్యలు తమ్ముడిలా ఆశీర్వాదం తీసుకుంటారు నిండు మనసుతో ఆడపిల్లలను ఆశీర్వదించి అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల, ఆప్యాయత అనురాగాలకి నిదర్శనంగా పూర్వం నుండి ఈ పండుగను జరుపుకుంటారు ఇలాంటి పండుగను ముందస్తుగా తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించటం అధికారులకు సిబ్బందికి ఆ యొక్క పండగ విశిష్టతను తెలియపరచడం చాలా ఆనందంగా ఉందని అధికారులు సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వాలదే

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- అమాయక ఆదివాసీలపై నిర్బంధాలకు స్వస్తి చెప్పాలి
- ఆపరేషన్ కగర్ పేరుతో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున దాడులు, హత్యలు ఆపాలి
- పాల్వంచ మండలం పాత సూరారం గ్రామంలో కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని







**పాల్వంచ ఆగస్టు 9 నవభూమి ప్రతినిది:** ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వాలదేని కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని పాత సూరారం గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అమాయక ఆదివాసీలపై నిర్భందాలకు స్వస్తి చెప్పాలని, అడవినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశం లోని ఆదివాసులే అడవులు, ప్రకృతి ప్రేమికులని, అడవులను రక్షించే వారు కూడా ఆదివాసులే అని అన్నారు. ఆదివాసులకు ఒక ప్రత్యేక జీవన విధానం, ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉంటారని, ఈ ప్రపంచానికి మూల వాసులు ఆదివాసులే అన్నారు. గోండు కుటుంబంలో జన్మించిన కొమరంభీం తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాటాలు నిర్వహించిన గొప్ప ఉద్యమకారుడని అన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి, అడవి, నీరు మాదే) అనే నినాదంతో అడవి బిడ్డలను ఏకం చేశాడని తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పాత సూరారం గ్రామంలో ఆదివాసీ కుటుంబాలందరూ ఎంతో ఆరాధనతో, ప్రేమతో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆనాడు కొమరం భీమ్ తెలంగాణలో తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభ దశల్లో ఉన్నప్పుడు తన ఆలోచనా విధానంతో, పోరాట విధానంతో కమ్యూనిస్టులను కూడా ప్రభావితం చేశారని పేర్కొన్నారు. 1940లో ఆనాటి పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన మరణించినప్పటికీ, ఆయన నినాదం ఆగలేదని అన్నారు. ఆనాడు త్యాగాలు చేసిన వారందరూ ఇప్పుడు వెలుగులోకి వస్తున్నారని తెలిపారు. ఆయన ఏ నినాదంతో మరణించారో ఆ నినాదం ఇవాళ ఇంకా కొనసాగుతుందని చెప్పారు. అటువంటి అమరవీరుల స్ఫూర్తితో సమాజంలో అట్టడుగు వర్గాల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసం, గిరిజన దళిత వర్గాల కోసం పోరాటాలు కొనసాగిస్తామని, వారి స్ఫూర్తి మనకు ఒక వెలుగులాగా ఉంటుందని తాను భావిస్తున్నానని, కొమరం భీమ్ ఆశయ సాధన కోసం, మంచి, న్యాయం కోసం ప్రాణాలు అర్పించాడని, ఆ న్యాయ మార్గాన్ని వదలకుండా అందరికీ సమ న్యాయం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, మండల అధ్యక్షుడు కొండా వెంకన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యులు డి సుధాకర్, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, పెద్దమ్మ గుడి డైరెక్టర్లు శనగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు, నాయకులు మన్నెం వెంకన్న, మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, మాజీ సర్పంచ్ బానోత్ విజయ్, రంజిత్, జక్కుల లింగేశ్వర్, వల్లపు యాకయ్య, జమ్ముల రాజశేఖర్, ఆవుల సతీష్, ఇల్లందులపాడు తండా మాజీ సర్పంచ్ రమేష్, శ్రీను, జకరయ్య, రామాచారి, బొమ్మెన సత్యనారాయణ, బొల్ల కృష్ణ, బానోతు లచ్చిరాం కొమరంభీం విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పోడియం వీరస్వామి, రాములు, ధనసరి మోజెస్, కుర్సు వీరభద్రం, మైసా రాము, తోలం బాబురావు, సత్యం పద్మారావు, సహదేవుడు, మంగమ్మ, మహేష్, కృష్ణ, వినోద్ పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

# అశ్వాపురంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం ఆగస్టు 9 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ నందు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ వేడుకలు ఘనంగా నిర్వహించుట జరిగింది. మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణకై వారిని చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దివస్ గా 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది అని చెపుతూ ఆదివాసీలకు ఆరాధ్యుడైన భీం సేవలను కొనియాడారు. కొమరంభీం, బిర్సాముండా లాంటి వీరుల వల్లనే నేటి ఆదివాసీలు స్వేచ్ఛగా బ్రతకగలుగుతున్నారన్నారు. ఈ సందర్భంగా కొమరంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు భాష భూమి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆదివాసుల చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అవసరాలని వివరించారు. ఆదివాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గిరిజనులకు ఎల్లప్పుడు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. ఆదివాసీ నాయకులు బట్టా సత్యనారాయణ పోడియం అనిల్, తెల్లం వీరభద్రం లు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఆదివాసీ వేడుకలు నిర్వహించుట చాలా ఆనందంగా ఉందని ఇది ఆదివాసీలపట్ల ఉన్న ప్రేమను చిత్తశుద్ధిని తెలియజేస్తుందని హర్షం వ్యక్తం



చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి, మండల అధ్యక్షునికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరుగంటి రమేష్ బాబు, బేతం రామకృష్ణ, బట్టా సత్యనారాయణ, పోడియం అనిల్ కుమార్, కారం శ్రీను, తెల్లం వీరభద్రం, తూము వీర రాఘవులు, బారాసు సంపత్, గొల్లపల్లి నరేష్, పాయం సర్వేశ్వరరావు, ఎస్.కె. మోసీన్, కోలా శశికాంత్, తాటి రామారావు, కొండ్రు రామచంద్రయ్య, తాటి భద్రయ్య, కలేటి వీరయ్య, సోడే చుక్కయ్య, మడకం దేవా, శెట్టిపల్లి ధర్మారావు, సబ్కా పిచ్చయ్య, సోలం నారాయణ, తంగెళ్ల రాజు, అనుబత్తుల సతీష్, సోడ్ జోగయ్య, కుర్సం చందు, పాయం సాయి, పోడియం పవన్, సోడి ధర్మయ్య, సవలం నిర్మయ్య, సోడి గణేష్, మడివి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు అన్ని రంగాల్లో రాణించాలి

## క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి: డిఎస్పీ సతీష్ కుమార్







**పాల్వంచ టౌన్ ఆగస్టు 9 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం లోని చంద్రాల గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ మరియు పాల్వంచ రూరల్ ఎస్సై బి.సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం పాల్వంచ డిఎస్పి మాట్లాడుతూ ఆదివాసి యువకులు అన్ని రంగాల్లో రాణించాలని అలాగే చదువుల్లో ఉన్నతంగా రాణించాలని యువత ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకూడదని మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదు అని అలాగే సైబర్ నేరాలకు గురికాకూడదని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అలాగే చదువుల్లో ఉన్నతంగా రాణించాలని ఆయన సూచించారు. గ్రామీణ రైతాంగం పంట సాగు సమయంలో నకిలీ విత్తనాల విక్రయ దళారుల చేతుల్లో మోసపోకూడదని, చిన్నపిల్లలను ఉద్దేశిస్తూ చదువుకునే పిల్లలు మంచిగా చదువుకోవాలని, ఆకర్షణ పేరుతో మోసపోకూడదని, జీవితాలను నాశనం చేసుకోకూడదని పిల్లలను అవగాహన కల్పించారు. పెద్దలకు వారి పిల్లల పట్ల పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఆదివాసి యువకులు మంచిగా చదువుకోవాలని అలాగే అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ యువకులకు వాలీబాల్ కిట్టులను అలాగే చిన్న పిల్లలకు స్లేట్ (పలకలను ) అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాల్వంచ రూరల్ ఎస్సై బి.సురేష్, పోలీస్ సిబ్బంది, చంద్రాల గూడెం తుమ్మలగూడెం రేగుల గూడెం మామిడిగూడెం రాళ్లచిలక గ్రామాలకు చెందిన పెద్దలు మహిళలు యువకులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేటర్ శరత్‌కు రాఖీ కట్టిన మేయర్



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 9:** ఖమ్మం 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరులకు రాఖీ కట్టి వారిపై వున్నా సోదర ప్రేమను సోదరీమణులు తెలియజేసే రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం మేయర్ కార్పొరేటర్ శరత్ గృహంకు వచ్చిరాఖీ కట్టి తన సోదర ప్రేమను చాటారు. తన గృహం కు విచ్చేసిన మేయర్ ను శరత్, ఇతర కుటుంబ సభ్యులు సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచడంతో పాటు రాఖీ కట్టిన సోదరి మేయర్ నీరజకు చీర, సారె తో సత్కరించారు. ఈ సందర్భంగా 50 వ డివిజన్ కు చెందిన పలువురు మహిళలు, అభిమానులు హాజరయ్యారు

# గుండాల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం





**గుండాల ఆగస్టు 9 నవభూమి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం గుండాల పోలీస్ స్టేషన్ నందు ఆదివాసి ప్రజలతో మీటింగ్ నిర్వహించనైనది. ఈ సందర్భంగా గుండాల సీఐ రవీందర్ మాట్లాడుతూ 1994 నుండి ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకోవాలని, ఆదివాసులుకు విద్య, వైద్యం సరిగా అందటం లేదని, పౌష్టిక ఆహార లోపం వల్ల చాలా మంది పిల్లలు మరణిస్తున్నారు అని ఈ సందర్భంగా ఐక్య రాజ్య సమితి తెలిపింది. అదే విధంగా ఆదివాసీలు వెనకబడుతనానికి విద్య కూడా ఒక కారణమని తె లపడం జరిగింది. విద్య ద్వారానే ఉద్యోగాలు సాధించవచ్చు అని, అదేవిధంగా రాజకీయాల్లో రాణించాలన్న విద్య అవసరం అని, వ్యాపారం చేయాలన్న, వ్యవసాయంలో మెలకువలు నేర్చుకోవాలన్న విద్య అవసరం అని తెలిపినారు.ప్రపంచంలో ఎన్నో జాతులున్నాయి అయినప్పటికీ కేవలం ఒక్క ఆదివాసి జాతికి మాత్రమే ఇటువంటి అరుదైన దినోత్సవం జరుపుకునే అవకాశం మనకు లభించిందని, అందుకే ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మనందరం గర్వంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆదివాసి జాతి సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మన జీవన విధానం మన ఆహారపు అలవాట్లు మనం నివసించే ప్రదేశం ఇవన్నీ మనకు ఒక ప్రత్యేకతను తీసుకొని వచ్చాయి. అటువంటి సాంస్కృతి సాంప్రదాయాలను కట్టుబాట్లని ఆచార్య వ్యవహారాలని కొనసాగించడానికి గుర్తుగా మన జాతి ఐక్యతను చాటి చెప్పడానికి గుర్తుగా ఈ ఆదివాసి దినోత్సవాన్ని మనమందరం ఘనంగా జరుపుకోవాలి. మన తెలంగాణ రాష్ట్రంలో గోండు కుకీ పరదా కోలాన్ కోయ చెంచు బిల్లు వంటి సుమారు 33 ఆదివాసి తెగలు ఉండి మన రాష్ట్ర మరియు దేశ జనాభాలో సుమారు 8 నుంచి 10 శాతం వరకు జనాభాను కలిగి ఉన్నాం.

ఇంతటి గొప్ప ఆదివాసీ జనాభాను కలిగిన మనమందరం మన ఐక్యతను చాటి చెప్పడానికి ఇది మనకు ఒక చక్కటి అవకాశం. వేదిక పైన మరియు ముందు కూర్చున్న అనేకమంది ఆదివాసీ నాయకులు తమ జాతి కోసం తమ జాతి హక్కుల కోసం నిస్వార్ధంగా పోరాడుతుండడం నిజంగా గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా వారందరినీ నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని అన్నారు

.ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్క ఆదివాసి సోదరుడు సోదరీమనులు మన ఆదివాసి జాతి హక్కుల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన రాంజీ గోండు, గోండు బెబ్బులిగా పేరుగాంచిన కొమరం భీమ్, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి గొప్ప వారి ప్రాణత్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జాతి హక్కుల కోసం జాతి ఐక్యత కోసం ప్రతి ఒక్కరు నిస్వార్ధంగా కృషి చేయాలి. మన ఆదివాసి జాతి హక్కుల కోసం ప్రయోజనాల కోసం అనేక రకాల చట్టాలు రూపొందించబడ్డాయి వాటిలో ముఖ్యమైనవి పీసా చట్టం మరియు వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్. కేవలం నాయకులకు మాత్రమే అవగాహన ఉంటే సరిపోదు, ఇక్కడికి వచ్చిన ప్రతి ఆదివాసి కూడా ఈ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. మన హక్కుల కోసం మనమే పోరాడాలి. ఈ రోజున మన కోసం రూపొందించబడిన చట్టాల అమలు వాటిలో ఉన్న లోపాలు మంచి చెడులు అన్ని కూలంకషంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం కోసం ఇదొక చక్కటి అవకాశం ఇందులో భాగస్వామి అయినందుకు నేను చాలా గర్వపడుతున్నాను, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అధికారిగా ఇక్కడి ఆదివాసి ప్రజల హక్కులను గౌరవిస్తూ, వారి సంక్షేమానికై వారి అభ్యున్నతికై మీ అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తాను. గుండాల యస్. ఐ. సైదా రవూఫ్ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడవలిసిన భాద్యత మనందరి పై ఉన్నదని తెలిపారు. అనేక సంఘాలు జాతి ఐక్యత కోసం, జాతి హక్కుల కోసం కృషి చేస్తూ ఉన్నాయి. ఈ రోజున అటువంటి సంఘాలన్నీ తమ సిద్ధాంతాలని పక్కనపెట్టి సంఘటితమై ఆదివాసి జాతి ఐక్యతను చాటి చెప్పవలసి ఉంది. ఇట్టి కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, ఈసం కృష్ణ, ఊకె బుచ్చయ్య, మాడె మంగయ్య, మానాలా వెంకన్న, గుండాల సిబ్బంది పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం ఆదివాసి ప్రభుత్వ ఉద్యోగులని సన్మానించడం జరిగింది.మీటింగ్ అనంతరం ఆదివాసి సంఘాలు మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగింది.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్









**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగష్టు 9:** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను, అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి, ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలన్నారు. ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ నిర్వహణను పరిశీలించారు. ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై సిబ్బందితో చర్చించారు.